క్లుప్తంగా

సమ్మర్ క్యాంపు కరపత్రాలు విడుదల



అచ్చంపేట రూరల్: పట్టణంలోని సాయినగర్ ఎంఎస్‌ఎస్ ఎక్సలెంట్ గ్రామర్ హైస్కూల్‌లో వేసవిలో నిర్వహించే ఉచిత సమ్మర్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, స్కూల్ చైర్మన్ సీఎం రెడ్డి, అచ్చంపేట వైస్ ఎంపీపీ అమరావతి కోరారు. గురువారం ఆ పాఠశాల ఆవరణలో క్యాంపునకు సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. నాలుగో తరగతి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులు అర్హులని తెలిపారు. కరాటే, డ్యాన్స్ వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



పెద్దకొత్తపల్లి: కొల్లాపూర్ నియోజకవర్గంలో ఈ నెల 25న నిర్వహించనున్న మహనీయుల జాతర ధూంధాంకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎస్‌ఐ రాముయాదవ్ గురువారం విడుదల చేశారు. కార్యక్రమానికి తెలంగాణ దండోర, తెలంగాణ జానపద కళాకారుల సంక్షేమ సంఘం రాముమాదిగ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించనున్నట్లు దండోర రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరు రాములు తెలిపారు. జానపద కళాకారుల సంక్షేమ సంఘం సభ్యులు నర్సింహ, రామకృష్ణ, యాదగిరి, పర్వతాలు, జ్యోతి పాల్గొన్నారు.

పాఠశాలలో ప్రవేశానికి అర్హత పరీక్ష

మన్ననూర్: స్థానిక పీటీజీ పాఠశాలలో గిరిజన, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల విద్యార్థులకు ఐదో తరగతిలో ప్రవేశం కోసం ఉమ్మడి గురుకుల పాఠశాలలో చేరేందుకు ఈ నెల 23న అర్హత పరీక్ష నిర్వహిస్తామని పాఠశాల ప్రిన్సిపాల్ పద్మావతి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పాఠశాలలో 384 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు అనుమతి ఉందన్నారు. పరీక్ష రాసే విద్యార్థులు ఉదయం 10 గంటల లోపుగా పరీక్ష హాలులో హాజరుకావాల్సి ఉంటుంది. విద్యార్థులు హాల్‌టికెట్, ప్యాడ్, బ్లాక్ లేదా బ్లూ పెన్ను ఆధార్‌కార్డు తప్పకుండా వెంట తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు.

హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోండి

కల్వకుర్తి టౌన్: గురుకుల పాఠశాలలో అయిదో తరగతి అడ్మిషన్ల కోసం వీ–టీజీసెట్–2023 పరీక్షను ఈ నెల 23న నిర్వహించనున్నట్లు జిల్లా గురుకులాల అధికారి దానం గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా 15 పరీక్ష కేంద్రాల్లో 5117 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని చెప్పారు. విద్యార్థులు గురుకుల సంస్థ అధికారిక వెబ్ సైట్ http:tgcet.cgg.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తామని తెలియజేశారు.

ఓటరు లిస్ట్ పరిశీలన

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని ముక్కిడిగుండం ఓటరు లిస్ట్, పుట్టిన తేదీ అవకతవకలను స్థానిక తహసీల్దార్ శివ శ్రీనివాస్ తన సిబ్బందితో కలిసి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఓటరు లిస్ట్‌లో తప్పులు లేకుండా చూసుకోవాలని, స్థానిక ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

పుస్తకాల వితరణ

కొల్లాపూర్ రూరల్: మండల పరిధిలోని ముక్కిడిగుండం వాసుదేవయ్య గ్రంథాలయానికి బోడబండ తండాకు చెందిన యువ కవి మేనవత్ రామదాసు నాయక్ రూ.10 వేల విలువ చేసే పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేటి పోటీ ప్రపంచంలో విజ్ఞానం వికసించడానికి పుస్తకాలు ఎంతో ఉపయోగ పడుతాయన్నారు. వాసుదేవయ్య మల్లేష్, శంకర్ నాయక్ పాల్గొన్నారు.

నల్లమల ప్రజల్లారా మన్నించండి: గద్దర్

మన్ననూర్: అంబేడ్కర్ సంఘం ఆధ్వర్యంలో 'భారత రాజ్యాంగ పరిరక్షణ' అంశంపై 18వ తేదీనా అమ్రాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రాలేకపోయినందుకు మన్నించాలని ప్రజా గాయకుడు గద్దర్ తెలిపారు. సంఘం సభ్యుల సమక్షంలో మన్ననూర్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సెల్ ఫోన్ ద్వారా ఆయన మాట్లాడారు. మంగళవారం అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరానని, వైద్యుల సూచన మేరకు సభకు రాలేకపోవడం ఎంతో బాధ కలిగిస్తుందని అన్నారు. 29న అమ్రాబాద్‌కు తప్పకుండా వస్తానని హామీ ఇచ్చారు.



అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

దోమలపెంట: జాతీయ అగ్ని మాపక వారోత్సవాలను భూగర్భ కేంద్రంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించారని కేంద్రం ఫైర్ సేఫ్టీ ఇంజినీర్లను, ఫైర్ సిబ్బందిని సీఈ సూర్యనారాయణ గురువారం అభినందించారు. వారోత్సవాలు ముగింపు సందర్భంగా భూగర్భ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వారితో పాటు, ఈగలపెంటలోని జెన్‌కో ఉద్యోగ నివాస కాలనీలో గృహిణులకు డీఏవీ పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన, నివారణపై తెలియజేశామన్నారు. ఫైర్ సేఫ్టీ డీఈ శ్రీకుమార్‌గౌడ్, ఏడీఈ రాము, ఎస్ఎఫ్ఓ.మల్లికార్జున ఫైర్ సిబ్బందిని తదితరులు పాల్గొన్నారు.



భూగర్భ కేంద్రం ఫైర్ సేఫ్టీ ఇంజినీర్లు, ఫైర్ సిబ్బందినుద్దేశించి మాట్లాడుతున్న సీఈ సూర్యనారాయణ



కొల్లాపూర్‌లో పోస్టర్ల ఆవిష్కరణ

కొల్లాపూర్: వేసవిలో అగ్నిప్రమాదాలు సంభవించకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఫైర్ స్టేషన్ అధికారి జీవీ శ్రీనివాసరావు సూచించారు. గురువారం పట్టణంలోని గాయత్రీ జూనియర్ కళాశాలలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. గాయత్రీ ఎడ్యుకేషన్స్ చైర్మన్ సురగాని శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి అగ్నిప్రమాదాల నివారణకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఎక్కడైనా ప్రమాదాలు సంభవిస్తే వెంటనే 101కు కాల్ చేయాలని సూచించారు. ఎల్ఎఫ్ఓ సురేష్‌కుమార్, హోంగార్డులు మహేష్, చంద్రమోళి, శ్రీకాంత్ తదితరులున్నారు.

వేసవి సెలవుల్లో జాగ్రత్తగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు



వైద్యాధికారులతో మాట్లాడుతున్న వెంకటదాస్

లింగాల: ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉందని, వేసవి సెలవుల్లో తగు జాగ్రత్తలు పాటించాలని ఏఎస్ఐ శ్రీనివాసులు విద్యార్థులకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, వేసవి సెలవుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కల్పించారు. వడదెబ్బకు లోను కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సెలవుల్లో ఎక్కువగా బయట తిరగవద్దని, సరదాలకు దూరంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా బాలికలు బంధువులు, ఇతర ఇళ్లకు వెళ్లే సమయంలో తగు జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులను దగ్గరకు చేరనీయవద్దని సూచించారు. సెలవులను వృథా చేయకుండా పైచదువుల గురించి ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పించాలి

బిజినేపల్లి: ఎండ తీవ్రత పెరిగిపోతుందని, ప్రజలు వడదెబ్బ, ఇతర అనారోగ్య సమస్యలకు గురికాకుండా చూసుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ వెంకటదాస్ సూచించారు. గురువారం తిమ్మాజిపేట మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో వైద్య అధికారులకు, పల్లె దవాఖానా అధికారులకు వేసవిలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, అవగాహన కార్యక్రమాలపై చర్చించారు. పుల్లగిరిలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి, లబ్ధిదారులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వైద్యాధికారి డా.స్వప్న పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఉప్పునుంతల: మండల కేంద్రంలోని కేదారేశ్వర ఆలయం వద్ద ఎంపీ నిధులు రూ.5 లక్షలతో వేసిన సీసీ రోడ్డు పనులను గురువారం నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు పరిశీలించారు. అదేవిధంగా ఆలయంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆయన తిరిగి చూశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడారు. గ్రామస్తులకు ప్రయోజనం చేకూర్చేలా దేవాలయం వద్ద సీసీ రోడ్డు వేయడం సంతోషదాయకమని అన్నారు. దేవాలయ అభివృద్ధి కోసం దాతలు అందిస్తున్న సహకారాన్ని ఎంపీ అభినందించారు. ఆలయ ఆవరణలో కల్యాణ మండపం, వంటశాల, భోజనశాల నిర్మాణాలను పరిశీలించారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కందనూలు: మహాత్ముల జీవిత విశేషాలకు సంబంధించిన నూతన క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్‌లో డీఈఓ గోవింద రాజులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు వాస రాఘవేందర్, రాజయ్య, పరమేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, రామచంద్రరావు, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కమిటీ చైర్మన్‌కు సన్మానం

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయం కమిటీ చైర్మన్ బల్లారి నాగేశ్వర్‌ను గురువారం సర్పంచ్ కోనేటి తిర్పతయ్య ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో సన్మానించారు. ఆలయంలో 15 రోజుల పాటు దైవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించడం, ఆ తర్వాత బ్రహ్మోత్సవాలకు ఆదాయం, ఖర్చులను వెంటనే వెల్లడించడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సమష్టిగా పనిచేసి ఉత్సవాలను దిగ్విజయంగా ముగించారని కొనియాడారు. కమిటీ చైర్మన్‌తో పాటు ఉపాధ్యక్షుడు మురళిని సన్మానించారు. సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు వెంకటగిరి, శ్రీనివాసులు, నాగరాజు, జనార్దన్, వీరస్వామి, నాగార్జున పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలి



సిర్సవాడ బస్టాండ్ కూడలిలో మాట్లాడుతున్న వార్ల వెంకటయ్య

తాడూరు: కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వార్ల వెంకటయ్య డిమాండ్ చేశారు. 'బీజేపీకి హఠావో దేశ్‌కో బచావో' ఇంటింటికి సీపీఐ ప్రజాయాత్ర నాలుగో రోజు మండలంలోని సిర్సవాడకు చేరుకుంది. ఈ సందర్భంగా బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించకుండా ప్రజావ్యతిరేఖ విధానాలకు పాల్పడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం సామాన్య మానవుడు సాఫీగా జీవించలేని విధంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచారన్నారు. సీపీఐ నాయకులు శివశంకర్, వెంకటస్వామి, మధుగౌడ్, నరేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ప్రజాప్రతినిధుల ఆగ్రహం



మాట్లాడుతున్న ఎంపీపీ బోజ్యానాయక్

కొల్లాపూర్: మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ బోజ్యానాయక్ అధ్యక్షతన గురువారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. పలువురు అధికారులు సమావేశానికి గైర్హాజరయ్యారు. ప్రతిసారీ అధికారులు సమావేశానికి రావడం లేదని, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసినా వారు పట్టించుకోవడం లేదని ప్రజాప్రతినిధులు ఆరోపించారు. అధికారులు రాకుంటే సమావేశాలు పెట్టడం ఎందుకని ప్రశ్నించారు. గ్రామంలో వేసిన రోడ్లకు బిల్లులు చేయమంటే పంచాయతీరాజ్ శాఖ అధికారులు కమీషన్లు అడుగుతున్నారని సింగోటం సర్పంచ్ మండ్ల కృష్ణయ్య ఆరోపించారు. అధికారులకు కమీషన్లు ఎందుకు ఇవ్వాలో చెప్పాలన్నారు. ఇప్పటికే చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్‌లు ఇబ్బందులు పడుతున్నారని, కమీషన్ల కోసం అధికారులు కూడా వేధించడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్య, విద్యుత్, వ్యవసాయం, మిషన్‌భగీరథ అంశాలపై సమావేశంలో చర్చించారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, ఎంపీడీఓ చెన్నమ్మతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

వీఓఏలకు కనీస వేతనం వేతనం ఇవ్వాలి

కల్వకుర్తి రూరల్: మండల పరిషత్ కార్యాలయం వద్ద సమ్మె చేస్తున్న వీఓఏలకు టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ యాదిలాల్ సంఘీభావం తెలిపారు. వజ్రలింగం, తిమ్మయ్య పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

వీఓఏలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి డిమాండ్ చేశారు. వీఓఏలకు గురువారం సంఘీభావం తెలిపారు. ఆంజనేయులు, శ్రీనివాసులు, ఫసియోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

స్పందించకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తాం..

తెలకపల్లి: వీఓఏల సమస్యలపై ప్రభుత్వం స్పందించకుంటే ప్రగతిభవన్‌ను ముట్టడిస్తామని సీపీఎం మండల కార్యదర్శి గోపస్ లక్ష్మణ్ హెచ్చరించారు. ఐకేపీలో పనిచేస్తున్న వీఓఏలు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారానికి నాలుగో రోజుకు చేరింది. ఈ సందర్భంగా లక్ష్మణ్ వారికి మద్దతు ప్రకటించారు. వీఓఏలు విజయ, గిరిజ, రజిత, మహాలక్ష్మి, జగదీష్, శివ, నాగేష్, హరిత పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: వీఓఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలని మండల వీఓఏలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలకృష్ణ, మురళి, భగవంత్, ఆశన్న, మురళీనాయక్, వెంకటయ్య పాల్గొన్నారు.



పెద్దకొత్తపల్లిలో నిరసన తెలుపుతున్న వీఓఏలు

పెద్దకొత్తపల్లి: వీఓఏల సమ్మెకు దళితహక్కుల సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి మద్దతు తెలిపారు. శ్రీనివాసులు, వెంకటయ్య, ప్రకాష్, సావిత్రమ్మ, నవనిత, నజియా ప్రవీన్ పాల్గొన్నారు.

తాడూరు: ఐకేపీ ఆధ్వర్యంలో వీఓఏలుగా పనిచేస్తున్న వారికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కేవీపీఎస్ అధ్యక్షుడు కాశన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్న వారికి మద్దతు పలికి ర్యాలీ నిర్వహించారు. లక్ష్మీ, రజిత, వెంకటస్వామి పాల్గొన్నారు.

ఘనంగా బాబు జన్మదిన వేడుకలు

కొల్లాపూర్: పట్టణంలో టీడీపీ నాయకులు చంద్రబాబునాయుడి జన్మదిన వేడుకలు పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్.పగిడాల శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి, పార్టీ శ్రేణులకు పంచిపెట్టారు. రామస్వామి యాదవ్, బాబురెడ్డి, సుధాకర్, కురుమయ్య, గోపాలకృష్ణ తదితరులున్నారు.

కల్వకుర్తి రూరల్: ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలను గురువారం కల్వకుర్తి పట్టణంలో ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ యాదిలాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పర్వత్‌రెడ్డి, వజ్రలింగం, తిమ్మయ్య, సతీష్, బాలయ్య గౌడ్, కృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఫిర్యాదు

కల్వకుర్తి రూరల్: పార్టీకి వ్యతిరేకంగా ఈ నెల 18న మండల పరిధిలోని ఎల్లికట్టలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకోవాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు విజయ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు ఫిర్యాదు చేశారు. ఎల్లికట్ట సమావేశంలో పాల్గొన్న వారు సొంత పార్టీ నేతలపై బురదజల్లే కార్యక్రమం నిర్వహించడంతో పాటు తప్పుడు ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయ్‌గౌడ్, మనోహరా చెన్నకేశవులు, గోవర్దన్, బాలయ్య పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

వెల్దండ: మండల పరిధిలోని కొట్రకి చెందిన వార్డు సభ్యులు విష్ణువర్ధన్‌రావు అనారోగ్యానికి గురయ్యాడు. గురువారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు బాధితుడిని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వపరంగా మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తామన్నారు. భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, నాగరాజు, రాజయ్య, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

కోడేరు: మండలంలోని తీగలపల్లికి చెందిన సుల్తాన్ మియా గుండెపోటుతో మృతి చెందడంతో రైతు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కాటమోని లింగన్‌గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. షరీఫ్, రాజు, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

అండగా ఉంటాం..

బిజినేపల్లి: మండల కేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన వెంకటయ్య కుటుంబానికి అండగా ఉంటామని రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు నెల్లికంటి మహేశ్వర్‌రెడ్డి గురువారం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించారు. అశోక్, శివ, ఆనందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికను కిడ్నాప్ చేసిన దుండగులను శిక్షించాలి

లింగాల: మండల పరిధిలోని కొత్తకుంటపల్లికి చెందిన ఓ కుటుంబం నాగర్‌కర్నూల్‌లోని ఎర్రగడ్డ వద్ద ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్న క్రమంలో మూగ, చెవుడు ఉన్న వారి పెద్ద కుమార్తెను మంగళవారం రాత్రి కిడ్నాప్ చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దివ్యాంగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆవంచ దేవేందర్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో పలువురు దివ్యాంగులు నాగర్‌కర్నూల్ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. సూత్రధారిగా ఉన్న బాలిక చిన్నమ్మతో పాటు కిడ్నాప్‌కు సహకరించిన వారందరిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఎండీ చాంద్‌పాష, రాజు, చంద్రయ్య పాల్గొన్నారు.

ముస్లింలకు ఇఫ్తార్

ఉప్పునుంతల: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ముస్లింలకు గురువారం స్థానిక కొత్త యశోద ఫంక్షన్ హాల్ యజమాని కొత్త చిన్న జంగిరెడ్డి ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాయకులు కొత్త చిన్న జంగిరెడ్డి, పెద్ద జంగిరెడ్డి, అనంతరెడ్డి, జనార్దన్‌రెడ్డి, నారాయణ్‌రెడ్డి, కుమారస్వామి, బురాన్, బషీర్, సైదులు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

లింగాల: అచ్చంపేట బీజేపీ నాయకులు సతీష్ మాదిగ ఆదేశాల మేరకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మండల కేంద్రంలోని జామా మసీదులో ముస్లింలకు ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ముస్లింలు, హిందువులు సోదర భావంతో మెలగాలని ఆకాంక్షించారు. సలేశ్వరం, విష్ణు, యాదయ్య, గణేష్, మహేష్, హరితేజగౌడ్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.



కల్వకుర్తి ఇఫ్తార్‌లో పాల్గొన్న ముస్లింలు



ఉప్పునుంతల ఇఫ్తార్‌లో పాల్గొన్న డా. వంశీకృష్ణ

కల్వకుర్తి రూరల్: రంజాన్‌ను పురస్కరించుకుని ఉపవాస దీక్షల్లో పాల్గొనే ముస్లింలకు ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, పట్టణంలోని అబుబాకర్ ఫంక్షన్ హాల్‌లో గురువారం ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఐక్యతా ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ఇఫ్తార్‌లో పాల్గొని ముస్లింలతో కలిసి భోజనం చేశారు. పెద్దఎత్తున ముస్లింలు ఐక్యతా ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సేవాభావం కలిగి ఉండాలి

అచ్చంపేట రూరల్: ప్రతిఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని అచ్చంపేట ఎస్ఐ గోవర్ధన్ కోరారు. గురువారం పట్టణంలోని పాతబజార్‌లో స్వర్ణకార, విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ ప్రారంభించారు. వివిధ గ్రామాల నుంచి పట్టణానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చడం గొప్ప విషయమన్నారు. చలివేంద్రం ఏర్పాటు చేసిన సంఘం నాయకులను అభినందించారు. సంఘం నాయకులు పాల్గొన్నారు.



తాగునీరు అందజేస్తున్న ఎస్ఐ గోవర్ధన్

నర్సరీల పరిశీలన

వెల్దండ: గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీల్లో పెంచుతున్న మొక్కల పెంపకంపై దృష్టిసారించాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కుప్పగండ్ల, కేస్లీతండాల్లో నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడారు. వేసవిల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలన్నారు. ఉయదం త్వరగా పనులకు వెళ్లి మధ్యాహ్నం వరకు తిరిగి రావాలన్నారు. రోడ్లకు ఇరువైపుల నాటిన మొక్కలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలన్నారు. ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు ఉన్నారు.



కేస్లీతండా మొక్కలను పరిశీలిస్తున్న శ్రీనివాసులు

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

కొల్లాపూర్: ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు కోరారు. గురువారం పట్టణంలోని 9వ వార్డు ఉర్దూ మీడియం పాఠశాలను వారు సందర్శించారు. పాఠశాలలో వసతి, సౌకర్యాలను ఉపాధ్యాయులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతుల కొరత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఖాదర్‌పాష, యూనూస్, బాలపీరు, సయ్యద్, జహంగీర్ పాల్గొన్నారు.

దాతకు ఘన సన్మానం



లింగాల: మండలంలోని శాయిన్‌పేట ప్రాథమికోన్నత పాఠశాలకు 16 సంవత్సరాలుగా చేయూత అందిస్తున్న అదే గ్రామానికి చెందిన సోమిసెట్టి చంద్రశేఖర్‌ను గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. వరంగల్ ఎన్ఐటీలో పని చేస్తున్న దాత ప్రతి ఏటా 5, 6, 7 తరగతుల్లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులకు మెడల్స్‌తో పాటు, నగదు అందజేస్తూ.. ప్రోత్సహిస్తూ వస్తున్నారని ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. హెచ్ఎం గణేష్, ఉపాధ్యాయులు రవినాయక్, మౌనిక, బాయి పాల్గొన్నారు.

ఘనంగా అభయాంజనేయ స్వామికి పూజలు



పెంట్లవెల్లి: మండల కేంద్రం ఆకుతోట అభయాంజనేయస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అంతే కాకుండా పంచామృతాభిషేకం, సింధూరలేపనం, ఆకుపూజ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారని అర్చకులు లోకేశ్వరయ్య తెలియజేశారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఉప్పునుంతల: మండలంలోని అయ్యవారిపల్లిలో గురువారం కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ చెన్‌రెడ్డి ఊర్మిళ, ఎంపీటీసీ బూరం మల్లేష్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కంటి చూపు మందగించిన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వడంతో పాటు కంటి ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయిస్తామన్నారు. నాలుగు రోజులపాటు గ్రామంలో, ఒక్క రోజు గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో శిబిరం ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయనున్నారని చెప్పారు.

కల్వకుర్తి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మనోహరా చెన్నకేశవులు కోరారు. గురువారం మండలంలోని మార్చాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు. గోవర్దన్, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, లింగం, భాస్కర్ పాల్గొన్నారు.



నేడు కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

ఉప్పునుంతల: కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి కార్యకర్తల సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు మండలంలోని వెల్టూర్ స్టేజీ సమీపంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కట్టా అనంతరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

బీటీ రోడ్డును నాణ్యతగా వేయాలి

తెలకపల్లి: నాణ్యత లేని బీటీ రోడ్డు వేయవద్దని, రోడ్డు పనులు నాణ్యతగా చేపట్టాలని బీఎస్పీ నాగర్‌కర్నూల్ ఇన్‌చార్జ్ మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి నుంచి పెద్దూరు వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రోడ్డు నిర్మాణంలో నీళ్లు పోయకుండా, ఇసుక, కంకర సరైన మోతాదులో కలపకుండా పనులు చేస్తున్నారన్నారు. రూ.3 కోట్లతో రోడ్డు నిర్మాణం చేస్తున్నామని చెబుతున్న ప్రజాప్రతినిధులు ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు లేకుండా రోడ్డు నిర్మాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు శివశంకర్, కళ్యాణ్, పృథ్వీరాజ్, కాశీం, రాము, రాజేశ్, ఆంజనేయులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం అందజేయాలి



అచ్చంపేట రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు సక్రమంగా విధులు నిర్వర్తించాలని మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నుంచి సరఫరా అయ్యే పౌష్టికాహారం సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. అలాగే వివిధ కాలనీల్లో ముస్లిం కుటుంబాలకు తోఫా అందజేశారు. కమిషనర్ బలరాంనాయక్, కౌన్సిలర్లు, సీడీపీఓ దమయంతి, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే కాన్పులు

తాడూరు: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల గర్భిణులంతా ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పులు నిర్వహించేలా ఆశవర్కర్లు అవగాహన కల్పించాలని వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌అభిరాం అన్నారు. గురువారం పీహెచ్‌సీలో మండలంలోని యాదిరెడ్డిపల్లికి చెందిన అనురాధ రెండో కాన్పు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు కేసీఆర్ కిట్‌ను అందజేశారు. మహిళలు ప్రభుత్వ ఆస్పత్రిలోని వైద్యసేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఏఎన్ఎం లక్ష్మీకుమారి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.